యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL /2006/17980 Postal Regd.No. vsp-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER
POST BOX NO. : 2, OLD DAIRY FARM POST, ADRASHA NAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346966611, 9490266640. christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM   సంపుటి : 7   సంచిక : 21   ఎడిటర్ : వై.కనకరాజు   2013 ఆగస్టు 1-15   పేజీలు : 8   ₹ : 5




సమానత్వాన్ని బోధించేవాడు కావాలి గాని సన్యాసి తత్వాన్ని బోధించేవాడు ఈ సమాజానికి అవసరం లేదు.
**- ఘంటా చక్రపాణి,** తెలంగాణ విశ్లేషకులు



ప్రార్థన అంటే దేవున్ని అడుక్కొనే సమయం కాదు. అది దేవునితో మనం సహవాసం చేసే సమయం.
**- ఇవాంజిలిస్ట్.పి.ఎస్.రాంబాబు**
బెంగుళూరు



ఇల్లంటే ఇంట్లో వస్తువులు కాదు! ఇల్లంటే మనుష్యులు.
**-కృష్ణ,** గంగమంగ చిత్రంలో




దేవుని గూర్చి లోకంలో అనేక తర్జన భర్జనలు వింటుంటాం. దేవుడెవరు? ఈ ప్రశ్నకు ఎవరికి తోచిన జవాబు వారు చెప్పుట కద్దు. ఆ మాత్రం ఈ మాత్రం గ్రంథ పరిశోధనలున్న వారు మాత్రం ఆయాగ్రంథాల్లోనున్న వాటినిబట్టి దేవుని తెలియజేస్తూంటారు. కొందరైతే అసలు దేవుని ఉనికే ప్రశ్నార్థకం అంటారు. దేవుడున్నాడన్న నమ్మకం మాకు లేదంటారు మరికొందరు. ఇలా అనేక రకాలుగా దేవుని గురించి మనం వినగలం. అయితే మనకో భాగ్యముంది. అదేదనగా...దేవుని గూర్చి సంపూర్ణంగా తెలియజేయు గ్రంథం బైబిలును కలిగి ఉండుటయే! ఇది మన సంపూర్ణ విశ్వాసం. ఆయా తరాల్లోనున్న వారి మాటలను బట్టి నేడు ఎందరో బైబిలు ద్వారా దేవున్నెరుగుతున్నారు. లోకంలో దేవుళ్ళుగా అనేకులు పరిగణింపబడుతున్నా... ఆయా దేవుండ్లనబడినవారిని పూజించు వారికి సహితం ఒక్కోసారి 'నమ్మదగిన దేవుడెవరు?' అన్న సందేహం వస్తుందన్న సంగతిని మనమూ అనేక సార్లు వింటుంటాం. దానికి జవాబు వారికెలా దొరుకుతుందో మనం ఎరగలేముగాని దానికి జవాబు మాత్రం పరిశుద్ధగ్రంథంగా ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులచే కీర్తించబడుతున్న బైబిల్లో చదువగలం.

'నమ్మదగిన దేవుని' గూర్చి బైబిల్లో గల వచనాన్ని ఓ సారి చదువుకుంటూ ముందుకెళ్దాం. బైబిల్లో వ్రాయబడిన, ప్రకటించబడుతున్న దేవుడే నమ్మదగినవాడా అన్నదీ పరీక్షించి చూడాలిగా..!

**★ ....కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును, వేయితరముల వరకు కృప చూపువాడును 'నమ్మదగిన దేవుడనియు' తన్ను ద్వేషించు వారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వానికి దండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను.**

మనకు ప్రకటింపబడిన.. మనమెరుగుతున్న దేవుడు, మనచే అనేకులకు ప్రకటింపబడుతున్న దేవుడు యెహోవా. ఆయనే తన ప్రజలకు తన్ను గూర్చి తెలియజేసుకున్న లేఖనాన్ని పైన చదివారు. ఆయన ఆజ్ఞలను అనుసరించాలి. వాటిని బట్టి నడవాలి. అలాంటి వారికి ఆయన వేయి తరాల వరకు కృప చూపుతానని పై లేఖనం ద్వారా వాగ్దానం చేస్తున్నారు. ఆహా, దేవుడెంత మంచివాడు. ఎంత 'నమ్మదగిన దేవుడు'.


2లో

**8వ సంవత్సరంలో 'క్రైస్తవనాడు' ప్రవేశించింది. అందుకు 'దేవునికి స్తోత్రము'. తొలినాళ్ల నుంచి ఎందరో సహకారులై ప్రోత్సహించారు. వారందరికీ మా వందనాలు.**
ఇకపై నుంచి వరుసగా ఆయా వివరాలను, ప్రోత్సహించిన వారి పరిచర్యలను గురించి వరుసగా కథనాలను ఇవ్వనున్నాం. పాఠకులకు వాటివల్ల అనేక విషయాలు తెలిసే అవకాశముంది. వాటితోబాటు బైబిలుకు సంబంధించిన అనేక మర్మగర్భ విషయాలను తెలుసుకుంటారు. 'క్రైస్తవనాడు'ను గురించి మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.
-ఎడిటర్





NORTH EAST WEST SOUTH

# విభజనపై నాటకాలు?!






రాష్ట్రం విభజించాలన్నది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం. అందుక్కారణాలు అనేకం! రాష్ట్ర విభజనపై అన్ని పార్టీలవారు స్పందించారు. తమ అభిప్రాయాలను చెప్పారు. తెలంగాణపై అనుకూలమంటూ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అభ్యంతరం లేదన్నారు. కొందరైతే అనుకూలంగా ఓటు వేస్తామని అన్నారు. ఎన్నో సంగతులు తెలంగాణపై రాష్ట్ర ప్రజలు చూసారు.. విన్నారు. చివరకు కాంగ్రెస్ అనుకూల నిర్ణయం ప్రకటించగానే ప్లేటు ఫిరాయిస్తున్నారు.

హైద్రాబాద్‌ను గురించే అభ్యంతరాలున్నాయి. హైద్రాబాద్ ఒక్కటి వదిలేస్తే చాలు మాకు అంటున్నారు సీమాంధ్రులు. సీమాంధ్రులు అన్నట్లు హైద్రాబాద్‌ను ఉంచితే విభజనకు సానుకూలమేనట! ఇదేం చోద్యం? ఇదెక్కడి న్యాయం? హైద్రాబాద్ తెలంగాణలో అంతర్భాగమే కదా అంటున్నారు తెలంగాణ వాదులు.

విభజన పై ఎవరెవరు ఏయే నాటకాలు ఆడుతున్నారో ప్రజల కిప్పుడిప్పుడే అర్థమౌతుందంటున్నారు విశ్లేషకులు. హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యమన్న నాయకులు ఇప్పుడిలా మాట్లాడ్డాన్ని కాంగ్రెస్‌లో అనేకులు తప్పుపడుతున్నారు. ఇది ఇంకెన్నాళ్లు సాగుతుందో.. దీని అంతమెప్పుడాయని ఎదురు చూడ్డం ఇరు ప్రాంతాల వారికి పరిపాటయింది. దీనికి తక్షణమే ముగింపు పలకాలి. ఆందోళనల వల్ల ప్రజలు, విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. రాష్ట్రానికి మేలు జరగాలని కోరుతున్న వారెక్కువగానే ఉన్నారు. అందుకోసం ప్రతి వారూ ప్రార్థించాలని క్రైస్తవ నాయకులు విశ్వాసులను కోరుతున్నారు.

# క్రైస్తవనాయకుల ముసుగులో...!

రాష్ట్రంలో 'క్రైస్తవనాయకుల' ముసుగులో భక్తిపరులైన అమాయక విశ్వాసులను బురిడీ కొట్టిస్తూ పబ్బంగడుపుకుంటున్నారా?! హైద్రాబాద్ తదితర ప్రముఖ నగరాల్లో అట్టివారు ఎక్కువగానే ఉన్నారా?! ఉన్నారనే విశ్వాసులు లోలోపట చర్చించుకుంటున్నారు. అది 'క్రైస్తవనాడు' దృష్టికొచ్చింది. అట్టివారి వివరాలు, వారు చేస్తున్న మోసాలు 'క్రైస్తవనాడు' బట్టబయలు చేయనుంది. అటువంటి బురిడీ నాయకులకు బైబిల్లో కనీస అక్షరజ్ఞానమే ఉండదు. ఇక ఆత్మీయ జ్ఞానానికి చోటెక్కడ. బైబిలు చదువని గ్రహింపని వారు నాయకులెట్లవగలరు? ఏం సేవ చేయగలరు? విశ్వాసులూ! మీకేమైనా ఈ విషయంలో అనుమానముంటే.. మీకెదురైన అట్టి నాయకులను బైబిలుకు సంబంధించి అంశాలను గురించి ప్రశ్నించి చూడండి! వాటికి జవాబు చెప్పలేక వారు నోరు వెళ్లబెట్టుట ఖాయం. అనేకుల చర్చలను బట్టి ఈ ప్రకటన క్రైస్తవుల మేలుకోరి ఇస్తున్నాం. కాబట్టి జాగ్రత్త పడతారని ఆశిస్తున్నాం. సంపూర్ణ వివరాలకై తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లు తప్పక చదవాలని కోరుతున్నాం. -బ్రదర్ వైకెయార్




(మొదటిపేజీ తరువాయి...)

వేయితరాల వరకు మన యెడల తన కృప చూపుతానన్న ఆయనకంటే మనం ఎవర్ని నమ్మగలం? ఆలోచించాలి. అట్టి 'నమ్మదగినదేవున్నే' మన బ్రతుకుకాలంలో అనేకులకు ప్రకటిస్తున్నాం. అందుకు 'సాక్ష్యంగా' బైబిల్లోగల అనేక లేఖనాలను లోకానికి ఎత్తిచూపుతున్నాం. వివరిస్తూ ఆయనే 'నమ్మదగిన దేవుడని' ఘనంగా ప్రకటిస్తున్నాం.

బైబిల్లో ప్రతి లేఖనం మనుష్యుల ఊహల్లోంచి పుట్టలేదని. అవి దేవుని అత్మవలన ఆయా కాలాల్లో ప్రవక్తల ద్వారా పలుకబడ్డాయని కూడా బైబిలే సాక్ష్యమిస్తుంది. అందుకు అనుగుణంగానే ఆయా లేఖనాలు మనుష్యుల సంగతులకు అతీతంగా కన్పడుతున్నాయి. మనుష్యుల ఊహలకు అందనంత ఎత్తున ఆయా లేఖనాలున్నాయి.

అందును బట్టి 'దేవునికి స్తోత్రం' చెల్లిస్తున్నా. బైబిల్లో యెహోవాయే దేవుడని మనమనేక చోట్ల చదువగలం. ఇంతకూ యెహోవా అంటే...? 'ఉన్నవాడని' బైబిలే చెబుతుంది. అంటే ఆయన అన్నింటి కంటే ముందే ఉన్నవాడని ఎరగాలి. సృష్టికి ముందే ఉన్నవాడు. నాశనం లేనివాడు. సదాకాలం ఉండువాడు. ఇదంతా దేవుని ఔన్నత్యాన్నే సూచిస్తుంది. కాని దేవుడంటే బైబిలు స్పష్టంగా ఏం చెప్పిందో ఓ సారి చూద్దాం...

**★ ఆదియందు వాక్యముండెను,వాక్యము దేవునియొద్ద ఉండెను, 'వాక్యము' దేవుడై యుండెను.**

చదివారుగా వాక్యము దేవుడని బైబిలు ఖండితంగా చెప్పింది.

కాబట్టి మనలో అనేకులు వాక్యములోనే దేవున్ని చూడగలుగు తున్నారు. అట్టివారే దేవునిచే ఘనపరచబడి మహిమ పరచబడు తున్నారు. అందుకు విరుద్ధంగా నేటి దినాల్లో ఎవరైనా ఓ రూపంలో దేవుడు మాకు కనబడ్డారని చెప్పినా, స్వరంతో మాట్లాడారని చెప్పినా అదంతా లేఖన వ్యతిరేకమే! ఆ విధంగా వారు లోకస్తులను మభ్యపెడుతున్నారని ఎరగాలి. అట్టివారు కొంతకాలం ప్రసిద్ధి చెందినా తుదకు శ్రమలపాలు కాగలరు. వారేకాదుగాని అట్టివారి కుటుంబం కూడా శ్రమనుపాలౌతుంది. వారిని అనుసరించే అనుయాయులు కూడా ఆలాగుననే శ్రమలపాలవక తప్పదు సుమా! అందుక్కారణం వారి లేఖన వ్యతిరేకతే. అది గ్రహించి అట్టి వారు దేవుని యెడల తనను తాను తగ్గించుకోవాలి. లేఖనానుకూలురుగా మారాలి. అలా మారితే వారు క్షమించబడగలరు. మీలో ఎవరైనా అలాంటి వారుంటే ఇది చదివినప్పటినుండైనా మారండి. మరింత తెల్సుకొనేందుకు సంప్రదించండి. మనం ఆశీర్వాదపాత్రులమగుటకే దేవునిచే పిలువబడ్డాం. ఏర్పాటుచేయబడ్డాం. దిన దినం వాక్యాన్నెరుగుతూ దేవునిలో బలపడాలి. లోకస్తులకు ఆశ్చర్యకరంగా కన్పిస్తూ చర్చలకు కారణభూతులమవాలి. ఈ విషయాన్ని ఈ లోకంలో ఉన్నంతకాలం మరువకండి. ఆ వాక్యమే దేవుడు. ఆ దేవుడే 'నమ్మదగినవాడు'. కాబట్టి వాక్యాన్ని ప్రేమించండి. ప్రతిదినం చదివిన వాక్యాన్ని గ్రహించండి. అనేకులతో పంచుకోండి. మనచే చదువబడుతున్న వాక్యమే మన ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన వాక్యరూపాన ప్రతిదినం మనల్ని దర్శించే దేవుడు. మనం కూడా ప్రతిదినం ఆయన్ను వాక్యంలో ప్రత్యక్షంగా చూడగలం. వాక్యంలో ఆయన్ను చూచే స్థితికి ఎదుగుటే ఆశీర్వాదం. ఆయన వాక్యరూపాన మన హృదయంలో నిండుతుంటే మన బ్రతుకులు పండక మానవని ఎరగండి. హృదయం నిండినదాన్ని బట్టియే నోరు మాట్లాడుతుందని యేసే చెప్పారు.. గమనించండి. మనమలా దేవున్ని అనగా వాక్యాన్ని ప్రేమిస్తుంటే మనకు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుతాయి. ఇది దేవుని వాక్యం మన కిచ్చిన భరోసా. నేను నా కుటుంబం అది నమ్మాం. మేం ఊహించన కార్యాలెన్నో దేవుడు మాయెడల చేసారు.. చేస్తూనే ఉన్నారు.. చేస్తూనే ఉంటారు. అందుకవసరమైనవన్ని సమకూరుతూనే ఉన్నాయి. అందుకు 'దేవునికి స్తోత్రం'. ఈ సంగతి నన్ను నాకుటుంబాన్ని అతిదగ్గరనుంచి చూచిన వారెందరో ఇస్తున్న సాక్ష్యానికి అక్షరూపం . మావలే నేడు లోకంలో అనేక కుటుంబాలు యేసుక్రీస్తుకు సాక్షులుగా ఉన్నాయి. మాబోటివారెందరో ఆయన్ను 'నమ్మదగిన దేవుడని' ప్రకటించుటకు కారణాలనేకం. రోజురోజుకు మా జీవితాల్లో ఎన్నో కార్యాలు జరుగుతూ మా ఎదుగుదలను లోకానికి ప్రస్ఫుటంగా కనబడజేస్తుంది. ఇలా అనేక సాక్ష్యాలు క్రైస్తవ కుటుంబాల్లో వినగలం, చూడగలం. దేవుడన్నవాడు మనచే ఆరాధింపబడుతూ పూజింపబడు తున్నాడంటే ఆ దేవుడు మనల్ని అంతము వరకు కాపాడినవాడై వుండాలి. మన మరణాంతరం కూడా ఆయన మనల్ని తన యెద్దకు చేర్చుకోవాలి. అప్పుడే మనం ఆయన్ను 'నమ్మదగినదేవుడని' లోకానికి ఘనంగా ప్రకటించగలం. యేసుక్రీస్తు మనల్ని విడువను ఎడబాయను అన్నారు. సదాకాలము మీతో ఉంటానని వాగ్దానం చేసారు. వాగ్దానం చేసినవాడు నమ్మదగిన వాడని బైబిల్లో ఆయన్ను గూర్చి వ్రాయబడింది. అంతము వరకు మనల్ని ఆయన స్థిరపరుస్తారని కూడా చెప్పబడింది. కాబట్టి మనం జీవించి ఉన్నా ఈ లోకయాత్ర ముగించినా ఆయన మనల్ని తన యొద్దకు చేర్చుకొనును. ఇట్టి వాగ్దానాలు ఇచ్చి నెరవేరుస్తున్న యేసుక్రీస్తు వారే 'నమ్మదగిన దేవుడని' ఇప్పటికే ఎందరో ప్రకటిస్తున్నారు. అందుకు బైబిలే ఆధారం. మనమూ ఆలాగుననే బైబిలును బట్టియే ప్రకటించాలి. మేం ప్రకటిస్తున్నాం యేసుక్రీస్తు వారు 'నమ్మదగిన దేవుడని'. మరి, వాక్యం చదువుతూ ప్రొద్దున్న లేచినప్పటి నుంచి రాత్రి పండుకొనే ముందు కూడా ఆయన్ను అనేక కోరికలు కోరుతున్నవారందరూ ప్రకటిస్తున్నారా? సరిచూచుకోవాలి. లేకుంటే కనీసం ఇప్పటినుంచైనా ప్రకటించండి మన ప్రభువైన యేసుక్రీస్తు 'నమ్మదగిన దేవుడని'. ఏమంటారు? అవునంటారా? అవునంటారనే నా ప్రగాఢ విశ్వాసం! సందేహాలున్నా ప్రశ్నలున్నా వ్రాసి మరింత వివరణలు తెల్సుకోండి, అనేకులతో పంచుకోండి. ఆయన 'నమ్మదగిన దేవుడని'. మన బ్రతుకులను నిరంతరం నూతన పరుస్తూ మనకే ఆశ్చర్యం కల్గిస్తూ తద్వారా అనేకులను ఆలోచింపజేస్తున్న ఆయన మనకు ఎంతైనా 'నమ్మదగిన దేవుడు'. అలాగే బైబిల్లో తప్పులు వెదకేవారికి విమర్శించే వారికి ఆయనే దేవుడా? అన్న ఆలోచనతో పరిశోధించే వారికి తానే 'నమ్మదగిన దేవుడనని' తన ఉనికిని లేఖనాల ద్వారా బయల పరుస్తారన్నది నిర్వివాదాంశం. ఆ విధంగాను ఎందరో ఆయన మార్గాన్ని అనుసరిచే వారిని లోకంలో చూడగలం . మన ప్రభువైన యేసుక్రీస్తును పరిశోధిస్తున్న కొలదీ ఆయనే 'నమ్మదగిన దేవుడు' అని ఎవరైనా సుళువుగా గుర్తించగలరు. తద్వారా తండ్రియైన దేవుని మరియు కుమారుడైన యేసుక్రీస్తు యొక్క కృపకు పాత్రులై నూతన జీవితాన్ని పొందుకోగలరు.

**★ ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను: సమస్తమును దేవునివలన నైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను.**

**'దేవునికి స్తోత్రము'**

***గమనిక*** : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

# రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో వాక్యానుసారంగా వివరించే అంశాలు...!

**❑ క్రైస్తవులకు ముగ్గురు దేవుళ్ళా?! ❑ యేసుక్రీస్తు దేవుడు కారా? ❑ 'సిలువ, దానికో ఛున్నీ'** (సిలువ, దానికో ఛున్నీలాంటి వస్త్రం ఉన్న చిత్రాలు చూపే క్రైస్తవులు విశ్వాసులకు నేర్పేదేంటి? అవి చూపుకి అందంగా కన్పడినంతమాత్రాన దేవుని వాక్యానికి అనుకూలమని భావించవచ్చా?) **❑ యేసుక్రీస్తు ఫొటో ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా? ❑ క్రీస్తు సంఘమే పరలోకం వెళ్తుందా? ❑ వివాహాల్లో హిందూ సాంప్రదాయాలు పాటించొచ్చా? ❑ మూడుముళ్ళు... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలకు సాదృశ్యమా? ❑ యెరూషలేమును గూర్చి క్రైస్తవ టి.వి.చానళ్లలో చెబుతున్నది లేఖనానుకూలమా? ❑ బైబిల్‌పై క్రైస్తవేతరుల, ఇస్లాం బోధకుల ప్రశ్నలకు జవాబులు ❑ తప్పుడు బోధకుల నోళ్లు మూయించేది విశ్వాసులే! ❑ ప్రార్థనా వీరులా..?! ❑ స్వస్థతావరం గల భక్తులా..? ❑ ప్రవచనాలు చెప్పగలరా..? ❑ పరిచర్యా ముసుగులో ఆస్తులు కూర్చుకొనుట తగునా? ❑ తీర్పు తీర్చకూడదా? ❑ సేవకులను ఏమీ అనరాదా? ❑ షరరబ్బబ్బబ్బబ్బ ఇదో భాషా? ❑ తెలుగు బైబిల్లో తప్పులున్నాయా? ❑ హీబ్రూ గ్రీకు భాషలు నేర్చుకొనుట తప్పనిసరా..? ❑ 'బహిరంగంగానే అబద్ధాలు'** (సభల్లో... 'ఇదిగో ఇక్కడ పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తున్నాడు', "ఆయన గాయపడిన హస్తం మనపై అల్లాడుచుండుట చూస్తున్నా.." అనుట వింటాం! ఆ మాటలు నమ్మవచ్చా..?) **❑ సంఘాల్లో, ఫెలోషిప్పుల్లో రాజకీయాలు? ❑ బైబిల్ ఎరుగని కాపర్ల, నాయకుల పిల్లలు! ❑ 'మొదట యేసే తర్వాతంతా కాసే!'** (మొదట్లో 'యేసు'ప్రభువు! తర్వాతి దినాల్లో 'కాసు'ప్రభువే!) **❑ రూపాయలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీలు! ❑** అనాథలను ఆదరిస్తామంటూ అడుక్కుతింటున్నవారెందరో! **'సొమ్ము అనాథలది సోకు వీళ్ళది, వీరి పిల్లలది'. ❑ ఆశీర్వాదమంటే స్కార్పియో, స్కోడా కార్లు, మేడలేనా? ❑ 'సేవకివ్వబడిన సొమ్ములు ఆస్తులుగా మారుతున్న వైనం!'** (సేవకివ్వబడిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాల్లో క్యాంపస్‌లు నిర్మించుకొనుటను బైబిల్ సమర్థిస్తుందా?) **❑ రూమాళ్ల వ్యాపారం ❑ 'మోసాల్లో ఇదోరకం!'** (మా టి.వి. ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారు) **❑ దెయ్యాలు వెళ్లగొడతామంటుంటారు ❑ మోసగించే 'లైవ్ ప్రోగ్రాములు' ❑ 'దేవుడు ఇప్పుడే మాట్లాడాడు, కన్పడ్డాడు' అంటూ మోసగిస్తారు.** ***వీటికి జవాబులు బైబిల్లోగల లేఖనాలనుబట్టి మీకు తెలిసినా పంపొచ్చు!***

## అవునా? కాదా?

కొంతమంది కులమత బేధాలు వద్దంటారు. కానీ తమ కుటుంబీకులకు, బంధువులకు, వివాహ, తదితర విషయములలో తమ కులము, అంతస్తు, హోదా సహవాసము గలవారే కావాలంటారు. క్రీస్తునందున్న వారు నూతన సృష్టి అంటూ పైకి చెప్తూ లోపలంతా లోకాచారములపైనే దృష్టి పెడతారు. మరికొంతమంది తమ కుటుంబీకులకు లేదా తమకు విధేయులైనవారికి మాత్రమే సహకరిస్తూ వారిని అనేకులకు పరిచయం చేస్తారు. మిగతా వారి విషయం మాత్రం పట్టించుకోరు. ఇదెంతవరకు న్యాయం?


**డి. సోలోమోన్ రాజు**
**విశాఖ**

## టిప్స్

❑ కూరల్లోంచి కరివేపాకును తీసి పక్కనపెట్టడం మామూలే. ఈ సారి అలా చేయకండి. కరివేపాకులో అపారంగా ఉన్న ఔషధ విలువలు జీర్ణశక్తిని పెంచడమే కాదు. మధుమేహాన్ని నివారించడంలోను సమర్థంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది. అందుకే కరివేపాకును పడేయకుండా తీనమనేది. నేరుగా తినలేం అనిపిస్తే మిక్సీలో వేసి ఆ పేస్ట్‌ని మజ్జిగతో కలిపి తాగేయవచ్చు. దీని వల్ల జీర్ణశక్తి కూడా పెరుగుతుంది.

❑ వేపుళ్లలో ఉప్పు ఎక్కువయితే కొద్దిగా సెనగపిండి చల్లండి. కూరముక్కలు కరకరలాడుతూ.. రుచిగా ఉంటాయి.

❑ బహుమతులు ప్యాక్ చేసే కాగితాన్ని పారేయకండి. దానిపై న్యూస్ పేపర్‌ను ఉంచి తక్కువ వేడితో అక్కడక్కడా ఇస్త్రీ చేస్తే మరోసారి గిఫ్ట్‌ర్యాంపింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది.

❑ కోడిగుడ్లని పగలకొట్టి పాత్రలో వేసే ముందు ఆ పాత్రని కడగడం మర్చిపోవద్దు. దీని వల్ల వాటిని శుభ్రపరచడం తేలిక.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 21 2013 ఆగస్టు 1-15



# ఆనందం

మనిషికి ఆనందం ఎన్నో విధాల లభిస్తుందనుకుంటుంటారు. అది వారి వారి ఆలోచనా విధానాల్ని బట్టి, అప్పటి పరిసర ప్రభావాల్ని బట్టి అలా వారికి అన్పించవచ్చు. కానీ ఆనందమన్నది మనిషికి కేవలం 'దేవునిలో', 'దేవునితో' మాత్రమే ఉంటుందన్నది నిజం.అదికూడా దేవుడెవరు అని ఎరిగినవారికి మాత్రమే అట్టి ఆనందం లభించగలదు. దేవున్నెరిగిన వారు తమ బ్రతుకుల్లో ఏమున్నా, లేకున్నా ఆనందించగలరు. ఆలాగే తమ జీవితాల్లోకి కొత్తగా ఏమొచ్చినా, ఏమిపోయినా కూడా ఆనందించగలరు. ఎందుకంటే వారు దేవున్నెరిగినవారు. దేవునిలో ఉంటూ దేవునితో జీవిస్తున్న వారు. కాబట్టే వారికా ఆనందం. అందుకు నిదర్శనంగా బైబిల్లో అనేక మంది జీవితాలు మనకు కన్పడతాయి. ఇంతకూ దేవుడెవరు అన్నది చెప్పనేలేదు కదూ! ఇంకెవరు ' వాక్యమే' దేవుడెవరోనన్నది బైబిలు స్పష్టంగా బయల్పరచింది. 'వాక్యము' 'దేవుడైయుండెను' అన్నది స్పష్టంగా లేఖనాల్లో చూడగలం. ఆ వాక్యమే 'కృపా' 'సత్య' 'సంపూర్ణుడు'గా 'మనమధ్య' 'నివశించెను'. అన్న జడ్జిమెంట్ లేఖనాన్ని కూడా చదువగలం. ఇక దానిపై ఆర్గ్యుమెంటేల! కాబట్టి వాక్యాన్ని అనగా మన ప్రభువైన యేసుక్రీస్తుని నిత్యం ఎరుగుతూ తామెరిగింది అవి తెలియని అనేకులకు తెలియజెప్పు వారే నిత్యం దేవునిలో, దేవునితో ఆనందింపగలరు. అట్టివారికి 'ఇహలోక' అత్యాశలుండవు. వారికున్నదల్లా ఇలలో ప్రభువుని ప్రకటించుట. అట్టి వారు తమ బ్రతుకు యాత్రానంతరం పరలోకంలో ప్రవేశించుట ఖాయం. ఇది లేఖన సత్యం. అందరూ 'ఎరిగి' అనుసరించుట, ఆచరణలో ఇతరులకు కన్పరుచుట మరి ముఖ్యం. కన్నులారా మనందర్ని చూచే దేవుడున్నాడని ఎల్లప్పుడు గుర్తుంచుకొని ఆ దేవుని సంకల్పాన్ని తెలియని వారికి తెలుపుటే క్రైస్తవుల కర్తవ్యం. అపుడే నిజమైన 'ఆనందం' అంటే ఎటో అనుభవంలోకి వస్తుందని నేనంటాను...! మీరేమంటారు?

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శనగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C** — *Current Account No.* : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. IFSC Code : ANDB0001396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

**★ తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్పప్రకారము కనెను**

**నరులు ఎంత ప్రత్యేకమైనవారో!**

భూమి మీద కొన్ని కోట్ల జీవులున్నాయి. వాటిలో అనేక జాతులు. కొన్ని శాఖాహారులైతే, మరి కొన్ని మంసాహారులు. వీటన్నింటిని చేసింది దేవుడేనని బైబిల్లో గల లేఖనాలను బట్టి మనం గ్రహించొచ్చు. దేవుడు మనిషిని మాత్రం ఓ ప్రత్యేకమైన వాడిగా సృష్టించారు. ఎందుకు ప్రత్యేకమైన వాడు అన్నామంటే భూమి మీద ఉన్న జీవకోటిలో తాననుకున్నది సాదించేందుకు నిరంతరం శ్రమించే స్వభావం మానవునికి మాత్రమే ఉంది. మాట్లాడుట కూడా నరునికే చెల్లు. భూమిపై మరే జీవికి ఆ లక్షణాలను గాని స్వభావాలు గాని లేవు. అవే మనల్ని భూమి మీద ప్రత్యేకపరిచాయన్నది నిర్వివాదాంశం. అందుకే మనిషి సమస్త సృష్టిని శాసించే వాడిగా ఎదిగాడు. ఆ ఎదుగుదలలో మనిషికి ఒక సందేహం వచ్చింది? అదేంటంటే మనం సృష్టిలో ఒంటరివారమా అని. అందుకు అన్వేషణగా గ్రహాలలో ఎవరైనా మనలాంటివారు,మనలాగా ఆలోచించే వారు లేదా మనకన్నా బాగా ఆలోచించే వారు ఉన్నారాయని ఆలోచనలో పడి పరిశోధనలు జరిగించటం మొదలుపెట్టాడు. ఆ విషయంలో నానా రకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయే తప్ప నిజం తేల్చలేకపోతున్నాం ఇప్పుడు. గ్రహాలలో మనకు తోడుగా ఎవరైనా ఉన్నారాయని ఆలోచిస్తున్నామే తప్ప మనతోనే మనలోనే ఎవరైనా ఉన్నారయని ఆలోచించుట మాత్రం అనేకులు మరిచారు. అలా మరిచిపోవుటే వారికి దేవునిని ఎరుగకపోవుటకు కారణమైంది. కాదంటారా? సృష్టిలో ఎవరికి ఏ జీవికి లేని లక్షణాలతో మనం జీవిస్తున్నామే మరి ఆ లక్షణాలు మనకు ఇచ్చింది ఎవరు అని ఒక్కసారి ఆలోచిస్తే మనకు తోడుగా ఎవరు ఉన్నారో అర్థమై ఉండేది. మిగిలిన జీవుల్లో లేని లక్షణాలు దేవుడు మనిషికేఎందుకు ఇచ్చారు? ఎందుకంటే మనిషి దేవుని కుమారుడు గనుక. సృష్ట్యారంభం నుండి అంతం వరకు లోకంలో ఉన్న వారందరూ ఆయనకు బిడ్డలే. గనుకనే మనకు అంత ప్రత్యేకత. పై వాక్యంలో ఆయన తన ప్రేమచేత మనలను కన్నాడని బైబిలు సాక్ష్యాన్ని చదివారు. దేవుడు మనకోసం ఒక భూమిని చేసి ఆ భూమి చుట్టు కొన్ని కోట్ల నక్షత్రాలు, గ్రహాలు, మండలాలు ఇలా ఎన్నో పరిభ్రమింపజేస్తున్నాడంటే అది మన మీద ప్రేమేనన్నది మనకు నిజంగా ఎంతో సంతోషకరమైన సంగతే! అలాంటి దేవాదిదేవున్ని కలిగియున్న మనం ఈభూమి మీద ఒంటరి వారమా ఒక సారి ఆలోచించండి! దేవుడు మనకు తోడుగా నీడగా ఉంటున్నారు కాబట్టే మనుష్యులు ఎన్ని తప్పుడుపనులు చేస్తున్నా సకాలంలో అన్ని సమకూర్చుతున్నాడు. మనం చేస్తున్న ప్రతి పని భావి తరాలకు తెలియజేయుటకు చరిత్రలు, యుద్ధాలు, మంచి వారికి మంచి పేరు, చెడ్డవారికి చెడ్డపేరు ఇలా అనేక విధములుగా మనకు బుద్ధికలుగుటకే ఎవరో ఒకరిద్వారా గ్రంథస్థం చేయించేది దేవుడేనన్నది గ్రహించాలి. మనుష్యులు తప్పులు చేయకుండా దేవుడు చూసుకోవచ్చుగా అని ఎవరు ప్రశ్నించినా సమాధానం చెప్పగల సమర్థుడే దేవుడు. నరులను స్వతంత్రులుగా చేసానని బైబిల్లోనే మనం చూడగలం. స్వతంత్రులను బానిసలుగా చూసే దేవుడు కాదాయన. అలాగని చెప్పి మనుష్యులు చేయు ప్రతి పనిని చూస్తూ ఊరుకోరని గ్రహించాలి. చెడ్డపన్నుల్ని చేస్తున్నపుడు దేవుడు అది తప్పని మనకు ముప్పు తెస్తుందని సూచనప్రాయంగా చూపిస్తారు. అది గ్రహించుకొని సరిచేసు కొనువారు శ్రమనుండి మేలులోకి ప్రవేశి స్తారు. అదే దేవునిని నమ్ముకొను మనలాంటి వారికైతే ఆ శ్రమే రాకుండునట్లు సహాయపడగలరు. ఒకవేళ శ్రమల గుండా వెళ్లవలసివచ్చినా తన దూతలను కాపుదలగా మన చుట్టు ఉంచుతారు. వారు మనల్ని కాపాడుతారు. ఇది దేవునిక మనపై ఉన్న అవ్యాజమైన ప్రేమ. మనవారు అనుకున్న వారందరూ దూరమై పోతారెమో గాని దేవుని నమ్మినవారు దేవునికి ఎప్పటికీ దూరమవలేరు సుమా! ఎందుకంటే ఆయన మిమ్మును విడువను ఎడబాయునని వాగ్దానం చేసారు. వాగ్దానం చేసిన యేసు నమ్మదగిన వారు. గుర్తుంచుకోండి!! గ్రహించుకోండి!!!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?! :*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

*డి.డి లు / ఎం.ఓ లు పంపవలసిన చిరునామా :* POST BOX NO. : 2, OLD DAIRY FARM POST
ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.
*Head Office :* Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.
9346960601, 9490266640
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in



ఆగస్టు 16-31 & సెప్టెంబర్ 1-15 మల్టీ కలర్ 20 పేజీలు



సెప్టెంబర్ 16-30 & అక్టోబర్ 1-15 12 పేజీలు



నవంబర్ 1-15 & 16-30 12 పేజీలు



డిసెంబర్ 1-15 12 పేజీలు



మార్చి 1-15 8 పేజీలు



మార్చి 16-31 8 పేజీలు



ఏప్రిల్ 1-15 మల్టీ కలర్ 8 పేజీలు



ఏప్రిల్ 16-30 8 పేజీలు



జూన్ 1-30 మల్టీ కలర్ 12 పేజీలు



జూలై 1-15 మల్టీ కలర్ 10 పేజీలు



జూలై 16-31 8 పేజీలు



ఆగస్టు 1-15 8 పేజీలు

★ అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మ
హృదయములలో ప్రకాశించెను. గనుక మేము 'మమ్మును' గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని, క్రీస్తుయేసునుగూర్చి ఆయన ప్రభువనియు, మమ్మునుగూర్చి
యేసు నిమిత్తము మేము మీ 'పరిచారకులమని'యు ప్రకటించుచున్నాము. **ఇట్టి ఘనమైన సేవలో.. మాకెందరో సహకారులు! వారందరికీ వందనాలు!!**

ఇది సువార్తను ప్రచురం చేసే పేపరు. అందుకు సహకరించే వారందరూ ఆశీర్వదించబడతారు. ద్వేషించేవారందరూ ఏమౌతారో అపోస్తలులు కార్యములు 5అధ్యాయంలో చూడగలమన్న అనేకమంది పాఠకుల సాక్ష్యాలే మాకో ఆదరణ. వారింకా చెబుతూ.... 'క్రైస్తవనాడు'కు సహకరించిన తర్వాత, సహకరించకముందున్న పరిస్థితిని బేరీజు వేసుకుంటే సుళువుగానే ఎవరికైనా తెలిసి పోతుందంటున్నారు. వారికి 'క్రైస్తవనాడు' యెడల ఉన్న నమ్మకాన్ని బట్టి ఈ సందర్భాన మరోసారి వందనాలు చెబుతున్నాం. ★ **సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి. సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరుచును గాక.** మనల్ని పరిశుద్ధపరుస్తున్న 'దేవునికి స్తోత్రము'.



జనవరి 1-31   మల్టీ కలర్   12 పేజీలు



ఫిబ్రవరి 1-15   8 పేజీలు



మే 1-15   మల్టీ కలర్   8 పేజీలు



మే 16-31   8 పేజీలు

**యేసుక్రీస్తుని అనేక నామములతో వర్ణిస్తూ, ఆ నామములకు ఆయనే అర్హులన్న సువార్తను తొలిపేజీలోనే ప్రకటిస్తూ ప్రారంభం నుండి పాఠకులను దేవునిలో బలపరుస్తున్న ఏకైక పేపరు 'క్రైస్తవనాడు'. బైబిలుపై విమర్శనాత్మక ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తే ఇస్లాం బోధకులు, క్రైస్తవేతరులకు తగురీతిన సమాధానాలిస్తూ అనగా తిరిగి ప్రశ్నించలేని స్థితి వారికి కల్పిస్తున్న పేపరు 'క్రైస్తవనాడు'. వాక్యాసక్తులకు ఆశ్చర్యాన్ని కలిగించే... లేఖనమర్మాలను అలవోకగా వివరించే పేపరు 'క్రైస్తవనాడు'. దుర్భోధకులు, గాయకులెంతటివారైనా వెరువక ఖండించే... పేపరు 'క్రైస్తవనాడు'. ఇది 'క్రైస్తవనాడు'ను ఎరిగిన వారిచ్చే సాక్ష్యం. దేవుని దయ, మనుష్యుల దయతో 7 నుంచి 8వ సంవత్సరంలోకి 'క్రైస్తవనాడు'ను ప్రవేశింపజేసిన 'దేవునికి స్తోత్రము'.**

# 'క్రైస్తవనాడు' ప్రత్యేకతల్లో కొన్ని... అన్నీ బైబిలుకు అనుకూలమే!

**జీవిత చందాలు అడుగుటలేదు :**

'క్రైస్తవనాడు' ఏనాడూ జీవిత చందాలిమ్మని ప్రచురించలేదు. ఇది 'క్రైస్తవనాడు'కే చెల్లింది. అలా అడుగుట బైబిలుకు వ్యతిరేకం కాబట్టి. ఎంత దొరికితే అంత చొప్పున విశ్వాసులనుంచి దండుకోడానికే 'జీవితచందా' ఉపయోగపడుట కడుశోచనీయం. రేపటి గురించి చింతించొద్దని బైబిలంటే ఏకంగా 'జీవితం' మొత్తానికి ఎలా అడగ్గలం?! జీవితమంటే ఎవరిది? చందాకట్టే పాఠకులదా? లేక పత్రికదా? ఆలోచించాలి. జీవితచందా పాఠకులు కట్టేరనుకోండి! ఆ పాఠకులు బ్రతికున్నంత కాలం పత్రిక పంపాలా? ఎన్ని సంవత్సరాలు? ఆ పాఠకులు చనిపోయిన తర్వాత సంగతో? ఆ పాఠకుల ఇంట్లో వారెవరైనా మళ్లీ చందాకట్టాలా? లేక అలా పంపుతూనే ఉంటారా? పాఠకులు చందా కట్టిన తర్వాత ఆ పత్రికో లేక పేపరో ఎంతకాలం నడుస్తుంది? ఇంతకాలం మీకు పత్రిక పంపగలం అన్న గ్యారంటీ ఆయా పత్రికల వాళ్లు ఇవ్వగలరా? లేక ఇస్తున్నారా? ఆలోచించాలి!

'జీవితచందాలన్నవి' కేవలం దొరికిన కాడికి దొరికినంత దండుకోడానికే నన్నది 'సత్య'దూరం కాదు. ఇది బైబిల్లో పట్టున్న వారు చెప్పిందే!! పాఠకులందరూ ఇట్టి విషయాలు గమనించాలి. మరి 'క్రైస్తవనాడు' సంగతో? అన్న సందేహానికి ముందే జవాబిచ్చాం. 'జీవితచందా' అడగమని. సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. ఇప్పటికే గతేడేండ్లనుంచి ఎందరో 'క్రైస్తవనాడు' చదివే పాఠకులున్నారు. కాబట్టి 'సంవత్సరచందా' మాత్రమే అడుగుతాం. 'క్రైస్తవనాడు' తొలిపేజీ నుంచే 'సువార్త'తో మొదలెట్టి తదుపరి పేజీల్లో బైబిల్లోగల అనేక సంగతులను ఆశ్చర్యకర రీతిలో వివరిస్తుంది. 'సువార్త'కు, 'సువార్త సహకారానికి' ఒక సంవత్సరం ముందునుంచే సిద్ధపడాలని బైబిలే ఘంటాపథంగా చెబుతుంది. అందుకే మేం కేవలం సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. వాక్యానికి లోబడే పరిచర్య చేస్తాం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

**మీ చందా పంపండని ఏనాడూ అడుగుట లేదు:**

పాఠకులకు ఫోన్ చేసో లేక ఉత్తరమేసో మీ చందా పంపండని 'క్రైస్తవనాడు' ఏనాడూ అడుగలేదు. అందుక్కారణం... క్రైస్తవులను అడగనవసరం లేదు. ఎందుకంటే వారు అడక్కమునుపే ఇచ్చే దేవుని కలిగున్నవారు. అదే మాదిరి చూపుతారు. అట్టివారే యేసుకు తమ్ముళ్లు, చెల్లెళ్లు.. తద్వారా దేవునికి పిల్లలు. దేవుని పిల్లలను ఆయన పని చేయుటకు ప్రత్యేకించి అడగక్కర్లేదు. ఆయాచితంగా వచ్చే వాటికై వారు వెంపర్లాడరు. ఉచితంగా ఏదీ తీసుకోరు. తాము పొందిన దానికి తగ్గట్లు ఇస్తారేగాని ఎవరికీ ఋణస్థులు కారు.. కాలేరు!

దేవుని జ్ఞానాన్ని నీ ఆస్తి అంతా ఇచ్చి కొనుక్కోమంటుంది బైబిలు. కాబట్టి 'క్రైస్తవులు' తాము ఆయా పేపర్ల ద్వారా ఎంతగా దేవుని జ్ఞానాన్ని నేర్చుకుంటుంటారో అంతాగా వెల చెల్లిస్తూనే ఉంటారు. అందుకు భిన్నంగా ఉన్న వారు క్రైస్తవులే కారంటుంది బైబిలు. పిసినార్లు (లోభులు) 'క్రైస్తవులే' కారు... కాలేరు అని నిర్ద్వందంగా చెబుతుంది బైబిలు. **'సర్వసత్యాన్ని' ఆకళింపు చేసుకొంటూ ఆచరణలో చూపేవారికి దైవాశీర్వాదాలన్నవి వాటంతటవే వస్తాయి.** - బ్రదర్ వైకెయార్

నాడు : పరిచర్య కోసం అపొస్తలులకు ఇవ్వబడిన సొమ్మును వారు అక్కడున్నవారికి అక్కర కొలది 'పంచిరి'. ఇది నాడు వారి నిస్వార్థ పరిచర్యకు రుజువు.

నేడు : పరిచర్య కోసం సేవకులకు ఇవ్వబడుతున్న సొమ్ములతో ఎవరి 'సామ్రాజ్యాలను' వారు నిర్మించుకో జూస్తున్నారు. నాడు సొమ్మును అపొస్తలులు 'పంచిరి'... నేడు ఈ సేవకులు ఆ సొమ్ములను తమ కోసమే 'ఉంచిరి' అని విశ్వాసులు పరిర్యలోగల తేడాను గురించి చర్చోపచర్చలు గావించుకుంటున్నారు. ఇది నేడు వీరి స్వార్థపూరిత పరిచర్యకు రుజువు. -బ్రదర్ వైకెయార్

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ 60 నిమిషాల ఆడియో కేసెట్‌లో 565 అడుగుల టేపు ఉంటుంది.

❖ కప్పలన్నింటిలోనూ గోలియత్ జాతి కప్పలు అతి పెద్దవి. ఇవి 33 సెం.మీ. పొడవు వరకూ పెరుగుతాయి.

❖ ఆరోగ్యవంతుడైన ఓ వ్యక్తి సాధారణంగా ఒక్క బూడిదరంగులోనే 500కు పైగా షేడ్స్‌ను చూడగలడు.


❖ ఐన్‌స్టీన్, హెలెన్‌కెల్లర్, అలెగ్జాండర్, నెపోలియన్, జూలియస్ సీజర్... వీరంతా ఎడమ చేతి వాటం కలవారే.


❖ కుక్కలు ఎక్కువగా ఉన్నది అమెరికాలో. రెండవ స్థానంలో ఫ్రాన్స్ ఉంది.

❖ కోలా వేలిముద్రలు మనిషి వేలిముద్రలను పోలి ఉంటాయి.

❖ మోనోక్లిడ్ పాము విషం కింగ్‌కోబ్రా విషం కన్నా శక్తివంతమైనది.

❖ చైనా తన ఆహార అవసరాలలో భాగంగా 10శాతం బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు 80శాతం మేర పెరుగుతాయి.





❖ అలస్కాను 1867లో రష్యా నుంచి ఎకరా భూమి రెండు సెంట్లు (డాలరుకు వంద సెంట్లు) లెక్కన అమెరికా కొనుగోలు చేసింది.

❖ ఆవు పాలతో పోల్చితే ఒంటె పాలలో పది రెట్లు ఐరన్ ఎక్కువగా ఉంటుంది.



❖ సీటు బెల్టు పెట్టుకోవాలనే నిబంధనను ప్రపంచంలోనే మొదటిసారి న్యూయార్క్‌లో 1984లో అమల్లోకి తెచ్చారు.



❖ ప్రపంచంలోనే అతి చిన్న దేశమైన వాటికన్‌సిటీ వైశాల్యం 109 ఎకరాలు.

❖ సుత్తి... కొట్టేవైపు భాగాన్ని చీక్ అనీ పిడి అడుగు భాగాన్ని పీన్ అనీ అంటారు.

❖ అమెరికా అధ్యక్షభవనం వైట్‌హౌస్‌లో 1825 దాకా ఆధునిక టాయిలెట్ లేదు.



క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/ పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

❑ ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు ❑ మీ గురించే మా పోరాటాలు ❑ మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది. ❑ మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం. ❑ మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ. ❑ సమాధులు, కమ్యూనిటీ హాళ్ల స్థలాలకై నిరంతరం పోరాడుతామంటారు. ❑ ఇంకా.. ఇంకా.. ఇంకా...

ఇలా అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై క్రైస్తవనాడు కథనాలు! (రాష్ట్రమంతా ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. రాజధానిలో అధికంగా ఉన్నారని తెలుస్తోంది. క్రైస్తవనాడు వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే క్రైస్తవనాడు కోరిక. అందుకే మా వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వీరికి అసలు తెలియదు. అది వీరికి అక్కరే లేదు. వీరికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆయా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది అనేకుల అనుమానం. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు మీ వివరణలు ఇవ్వండి. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! క్రైస్తవనాడు సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం.

క్రైస్తవులందరి ప్రయోజనార్థం అనేకుల కోరికపై మరోసారి ఇదివ్వడమైంది. పాఠకులిది గమనించి ఈ విషయాలు వీలున్నంత మందికి తెలపాలని కోరుతున్నాం. -ఎడిటర్

# ఇశ్రాయేలు -దైవాశీర్వాదం

**అయితే యాకోబూ, నిన్ను సృజించిన వాడగు యెహోవా.. ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**

**-నేను నిన్ను విమోచించియున్నాను. భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను, నీవు నా సొత్తు. - యెషయా 43:1**

క్రీస్తును నశియించుచున్న మన ఆత్మకు రక్షకునిగా అంగీకరించిన తరువాత మాత్రమే ఆయన సొత్తు కాగలము. అప్పుడు దేవుని గృహములో సదాకాలము ఆనందముతో జీవించగలము. యాకోబు తన తండ్రి యింటనుండి పారిపోవుటకు గల కారణమేమి? తన అన్నయగు ఏశావును మోసగించుటయేగదా! అవును, యాకోబు రెండు మారులు ఏశావును మోసపుచ్చెను. మొదటిగా జ్యేష్ఠత్వము, రెండవదిగా తండ్రి యొద్ద నుండి ఏశావుకు రావలసిన దీవెనలను కపటోపాయముతో యాకోబ తీసికొని పోయెను.అన్నను, తండ్రిని మోసగించిన తరువాత అతడు ధైర్యముగా తండ్రియింట నివసించ లేకపోయెను. తన పేరుకు తగినట్లుగా సరిగానే అతడు ప్రవర్తించాడు. దైవగ్రంథం యాకోబు అను పేరుకు మోసగాడు అను అర్థాన్ని భోధిస్తుంది. అతడు తన తండ్రియింటనుండి పారిపోయాడు. అయితే పెనూయేలు అను స్థలమునకు అతడు చేరినప్పుడు దేవుడు అతని జీవితమును సరిచేయుట ప్రారంభించెను. అతడు హృదయములో నెమ్మది పొందెను, పగవాడగు తన అన్నతో సమాధానపడెను. నూతన జీవితమును సంపాందించుకొనెను. ఆ స్థలములోనే అతని పేరు 'ఇశ్రాయేలు'గా మార్చ బడెను. అతడు ప్రార్థనలో దేవునితో పోరాడి ఆశీర్వాదము సంపాందించుకొనెను. ఇశ్రాయేలు అనగా దేవునితో పోరాడువాడు అని అర్థం. మనము ధైర్యముగా ఎప్పుడు జీవించగలం? మన ప్రవర్తన సరిగా నున్నప్పుడేగదా! దొంగతనము, వ్యభిచారము, మోసము, హృదయమందు రచించుకొను రహస్య ఆలోచనలు జరిగించుచూ ధైర్యముగా జీవించగలమా? లేదు, రహస్యమందు నుండి చూచుచున్న దేవుని యెదుట మనము సరిగా ప్రవర్తించినప్పుడు మాత్రమే భయమును విడిచిపెట్టి ధైర్యముగా జీవించగలం.



బ్రదర్ జె. ఫిలిప్

'యాకోబు' మోసగాడై తన తండ్రి యింటిని విడిచాడు. అతడు ఇశ్రాయేలుగా మారిన తరువాత మాత్రమే తిరిగి తండ్రి యింటికి రాగలిగాడు. దేవుడు యాకోబును మోసపు జీవితం నుండి విమోచించాడు. అతని పేరు మాత్రమే కాదు, అతడు జరిగించిన మోసములను ఒప్పించి, జీవితమును మార్చి 'ఆశీర్వదించెను'.

**అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును -సామెతలు 28:13**

యాకోబు 'మోసగాడన్న' అర్థాన్ని పేరులోనే గ్రహించాం. నేటి దినాలలో చాలా పనులలో మోసం ఉంటుంది కదా! మరి వాటిని జరిగిస్తున్న అందరి పేర్లు? ? ?... పేర్లు ఏవైనప్పటికి ప్రతివారు జరిగించు మోసం దేవునికి తెలుసు. జాగ్రత్త! చేసే ప్రతి పని దేవుని యెదుట సరిగా లేకపోయినట్లయితే, వాటిని ఒప్పుకొనుము. మనకు రక్షకుడాయనే. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు మనకు సహాయకుడు. పాపములను క్షమించి, విడుదలనిస్తాడు. అప్పుడే మనమాయన సొత్తుగా మారగలం. ఆయన యింట ధైర్యముగా జీవించగలం. అప్పుడాయన పిలిచే పేర్లు మనకు తగును. ఆ పేర్లు మనము ఆయనకు వారసులమని తెలియజేస్తాయి.

**తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. -యోహాను 1:12**

## టిప్స్

❖ ఆకు కూరలు, ఆకుపచ్చని కూరగాయలు ఉడికించేటప్పుడు చిటికెడు పంచదార వేయండి. కూర పచ్చదనం కోల్పోకుండా రుచిగా ఉంటుదట!

❖ కొవ్వొత్తులను వెలిగించే ముందు వాటి పైభాగాన కాస్త ఉప్పురాస్తే ఎక్కువ సమయం వెలుగుతాయి.

❖ కాకరకాయ చేదు పోవాలంటే.... తరిగిన ముక్కల్ని అరగంటసేపు బియ్యం కడిగిన నీటిలో ఉంచండి.

❖ జీడిపప్పును బాణలిలో దోరగా వేయించి ఆ తర్వాత డబ్బాలోకి తీయండి ఇలా చేయటం వల్ల జీడిపప్పు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

❖ బ్యాగు జిప్ గట్టిగా పట్టినట్టుంటే సబ్బును అంచుల వెంబడి రాయలి.

## మేఘసందేశం

ఒక మేఘం వచ్చింది :
ఇశ్రాయేలీయుల కానానుయాత్రలో- పగటిమేఘస్థంభమై -
రాత్రివేళ వెలుగిచ్చు అగ్నిస్థంభమై- నడిపించింది.

ఒకమేఘం నిలిచింది :
సీనాయి కొండపై - యెహోవా మహిమ -
కొండ శిఖరాన నిలిచింది
దానిలోనుండి మోషేను పిలిచెను - దేవుడు

ఒక మేఘం తెలసింది :
ఇంద్రధనస్సుగ - దేవుని నిబంధనకు గుర్తుగ
జలప్రళయంతో జీవరాసులకిక అంతంలేదని...

ఒక మేఘం పలికింది :
ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు
నేనానందించుచున్నాను అని యేసు గూర్చి!

ఒక మేఘం కొనిపోయింది :
పునరుత్థానుడైన - మన ప్రభుని -
తండ్రి కుడి పార్శ్వాన చేర్చింది

ఒక మేఘం వస్తుంది!! :



సహోదరి
వివేకవతి. జో
విజయనగరం

➤ నువ్వు ధైర్యంగా ఒక్క అడుగు ముందుకువేస్తే విజయం పది అడుగులు ముందుకు వస్తుంది.
- రవీంద్రనాథ్ ఠాగూర్.




**నే**డు అనేక సంఘాల్లోను, విశ్వాసుల్లోను తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును ఆరాధించువారు తగ్గుతున్నట్లు చూడగలం. అలా అన్నందుకు కోపగించకండి. ఆ మాట సత్యదూరం కాదు. తమను నడిపే కాపర్లు లేక సువార్తికులు పేరేదైతేనేం వారిని ఆరాధించువారే ఎక్కువై పోతున్నారు. దేవునిని, యేసును ఎవరేమని విమర్శించినా వీరు పెద్దగా చలించరు. అదే వారిని నడిపే నాయకున్ని ఏమైనా అన్నారో ఇక అంతే సంగతులు! అన్న వారిపై అంతెత్తున లేస్తారు. అందులో నిజమెంత అన్న ఆలోచన కూడా రాదు వీరికి. వీరి హృదయం నిండా ఆయా నాయకులు, కాపర్లే నిండి ఉంటారన్నది సత్యదూరం కాదు. అందువల్ల అట్టివారి హృదయాల్లో ఇక యేసుకు చోటెక్కడ? ఆలోచించాలి! పోనీ వీరి నాయకులేమైనా వీరిని బ్రతుకునంత కాలం వీరిని కాపాడగలరా? నడపగలరా? అలా నడపాలంటే వారు, వీరూ బ్రతుకుండాలిగా?! మరణం వరకు అలా వారు కలిసి జీవించుట అసాధ్యం! అదే మన సాంగత్యం జీవం గల దేవునితోనైతే.. ఆలోచించండి! దేవుడు ఎప్పుడూ అందర్నీ కాపాడగలరు కదా. మనం జీవింతం ముగిసేవరకు ఆయన కాపాడగలరు. మరణాంతరం కూడా ఆయన మన ఆత్మను రక్షించగలరన్న లేఖనాలే మనకెంతో ఆదరణ.. కాదంటారా? ఆలోచించండి. ఎంత గొప్పవారైనా మనల్ని ఈ లోకాన నడిపే వారు ఒకర్ని ఒకరు ఎడబాయక తప్పదు. దేవుడెన్నడు ఎడబాయడు.లోకాన నేడు అనేకులు ఆరాధించే వారి నాయకులు లేక కాపర్ల దగ్గరే కడవరకూ వారు ఉ ండగలరన్న గ్యారంటీ కూడా లేదు. ఏ మాత్రం తేడా వచ్చినా వారి మధ్యన విభేధాలు వచ్చి వీడుట ఖాయం. నాయకత్వ మార్పు అప్పుడు తప్పదు. ఈ లోకాన ఎలా ఉన్నా, ఎవరి చెంత ఉన్నా బైబిల్లో గల లేఖనాలను

# వ్యక్తి ఆరాధనలో..!

ఎరుగుతూ అందరూ బలపడాల్సిందే. 'తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్త వారే మన హృదయంలో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండాలి'. మీలో అనేకులు ఇప్పటికే అటువంటి వ్యక్తి ఆరాధనల్లో కొట్టుమిట్టాడుతుండవచ్చు. మీరట్టివారైతే దయచేసి అట్టి వ్యక్తి ఆరాధనను వీడండి. దేవుని శక్తినే ఆశ్రయించండి. అపుడు చూడండి ఈ లోకంలో మీ బ్రతుకులెంత విస్తరింపబడతాయో. స్వతంత్రులై దేవుని దయతో బహుగా విస్తరింపబడాలంటే.. మీరు సొంతంగా సేవలో ఫలిచాలంటే.. లేక లోకంలో ఫలించాలన్నా తగు సహాయం దేవుడే చేయగలరు. గమనించి వ్యక్తులపై అభిమానం చూపండి. దురభిమానం కూడదని తెలుసుకోండి. సద్విమర్శలు చేయువారిని బట్టి సరిచేసుకోండి. మరోసారి చెప్తున్నా.. మీ నాయకులపై అభిమానం పెంచుకుంటే పర్వాలేదు. ఆ అభిమానంతో మీ బ్రతుకులను క్రీస్తుకు దూరం చేసుకోకండి సుమా! ఒకవేళ ఆ నాయకులు మిమ్మల్ని దూరం పెడితే లేక ఆ నాయకులు చనిపోతే... మీ పరిస్థితేంటి? ఒకసారి ఆలోచించండి. ఎల్లప్పుడూ జీవించే దేవునినే మీ హృదయంలోనూ, ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ ఉంచుకోండి. వ్యక్తుల్ని ఆరాధించువారు దేవునిలో రాను రాను ఎదుగుదలనుకోల్పోతారు. తుదకు భ్రష్టులైపోయేందుకూ ఆస్కారముందని గ్రహించండి. మీరలా ఉంటే ఇప్పటి నుండైనా మారండి. మార్పు దేవుని కిష్టం. అట్టి వారిని తదుపరి దినాల్లో బహుగా ఫలించునట్లు దేవుడు చేయ సమర్థుడు. అట్టి దేవున్నే మనం అనుదినం బైబిలు ద్వారా ఎరుగుతున్నాం. ఎరిగిన దేవున్ని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు వారిని కలిగుండాలి. ఆ విషయం మన బ్రతుకుల్లో ఇతరులకు స్పష్టంగా కన్పడాలి.

# ఇది నిజం కాదా?!

ఏ మిషనరీ లేక పాస్టరు... విదేశీయులతో మీటింగులు లేక గెట్‌టుగెదర్ లాంటివి పెట్టారంటే చాలు క్రొత్త కార్లు, బిల్డింగులు, స్థలాలు, లేక అధునాతన గృహోపకరణాలు కొన్నట్లే! అలా కాకుంటే విదేశాలు వీరెళ్లొచ్చినా చాలు...! పై చెప్పబడినవన్నీ కొన్నట్లే? ఇలా అనేకమంది విశ్వాసులు ఆంధ్రా అంతటా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ప్రియపాఠకులూ! మీ ప్రాంతాల్లో అలాంటి వారిని గురించి మీకు తెలిస్తే వెంటనే మాకు తెలియజేయండి. సేవకు ఇవ్వబడిన సొమ్ముతో సొంతాస్తులు కూర్చుకొంటూ విలాసాలు వెలగబెట్టుట సేవకాదని వారికి గుర్తు చేద్దాం. తద్వారా వారు మార్పు చెందాలి. సేవ బలపడాలి, మన ప్రభువైన యేసుక్రీస్తు మహిమ పర్చబడాలి. మనందరికి ఆశీర్వాదకారణమదే కావాలి. ఏమంటారు? ఔనంటే వెంటనే అట్టివారి వివరాలు ఫోన్, ఎస్ఎమ్మెస్, ఈమెయిల్ ద్వారా తెలియజేయండి. ప్రభువు మనకు తోడైఉండి నడిపించి, బలపర్చి, ఘనపర్చును గాక! - ఆమెన్.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | అంతరాత్మా? అదేమిటి?

అంతరాత్మ! ఇది చాలా బరువైన మాట. అయితే అందరూ దాన్ని చాలా సులభంగా, తేలికగా వాడేస్తూ వుంటారు. కాలాలు మారుతున్నాయి. వాటి ప్రకారం కాల ధర్మాలు మారుతున్నాయి. దొంగతనాలే వృత్తిగా జీవించే వారి అంతరాత్మ వేరు, దాని ప్రబోధం వేరు. వేశ్యా వృత్తి కుల ధర్మంగా స్వీకరించి తరతరాలుగా జీవిస్తున్నవారి అంతరాత్మ ప్రబోధం వేరు. దేవుడి పేరు చెప్పకొని మోసాలు చేసేవారికి అసలు అంతరాత్మ వుందా అనిపిస్తుంది.

ఇలా వంశాను క్రమంగా వచ్చే సామాజిక వ్యవస్థలో అంతరాత్మలు వాటి ప్రబోధాలు అనేక రకాలు. అలాంటప్పుడు ఏదైనా సందర్భంలో, "నీ అంతరాత్మనడుగు, నీవు చేస్తున్న పని సరైనదో కాదో నీకే తెలుస్తుంది" అని మనమంటే చిక్కులో పడ్డామన్నమాటే. దానికేదైనా ఒక నిర్ణీత ప్రమాణం వుంటే బాగుండును.

నా వాచీ కరెక్టు, ఇది రేడియో టైం (లేక టి.వి. టైం) అనే మాటకు అర్థం వుంది. కాని అంతరాత్మ సంగతి అలాకాదు. ఒక మనిషిలో ఒకప్పుడున్న మంచి అంతరాత్మ, దేశ కాల పరిస్థితులను బట్టి పరివర్తన చెందుతూ వుంటుంది.

తర్ఫీదు ఏదైనా దేశం, కాలం, పరిస్థితులు ఏవైనా, మారని మనస్సాక్షి ఒకటుంది. దానికి ఒకే ఒక ప్రమాణం వుంది. అక్కడ రకరకాల అంతరాత్మలు వుండవు. ఒకే ఒకటి, అది దైవ ప్రసాదిత అంతరాత్మ. అది ఒకే మార్గంలో నడుస్తుంది. ఆ మార్గం మరణానంతరం మనల్ని స్వర్గానికి చేరుస్తుంది. యేసుక్రీస్తు "నేనే మార్గమును" అని చెప్పాడు. ఆ మార్గం, దాని వివరాలు, యేసుక్రీస్తు ఆయన జీవిత విశేషాలు చెప్పే గ్రంథం ఒకటుంది. అది 564 పేజీల పుస్తకం. మాకు వ్రాస్తే దాన్ని మీకు ఉ చితంగా పంపిస్తాం.

నిరీక్షణ

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!




❖ క్రీ.శ. 1619లో ఉత్తర అమెరికా వర్జీనియా రాష్ట్రంలోని జేమ్స్‌టౌన్‌లోకి మొట్టమొదటిసారి కొందరు నల్లజాతి వారిని బానిసలుగా నిర్బంధించి తీసుకొచ్చారు.

❖ క్రీ.శ. 1914లో రష్యాపై జర్మనీ యుద్ధం ప్రకటించడంతో మొదటిప్రపంచ యుద్ధం ప్రత్యక్షంగా ప్రారంభమైనట్లైంది.

**ఆగస్టు 1**

❖ క్రీ.శ. 1858లో భారత్‌లో వైస్రాయి పదవి పరిచయం.

❖ క్రీ.శ. 1870 ప్రపంచపు తొలి భూగర్భరైల్వే 'టవర్ సబ్‌వే' లండన్‌లో ప్రారంభమైంది.

**ఆగస్టు 2**

❖ క్రీ.శ. 1954లో పోర్చుగీసు వారి నుంచి దాద్రానగర్ హవేలీ స్వాతంత్రం పొందింది. దానికి గుర్తుగా అక్కడ ఈ రోజును విమోచన దినోత్సవంగా జరుపుకొంటారు.

**ఆగస్టు 3**

❖ క్రీ.శ. 1967లో నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాల్వలను ఇందిరాగాంధీ ప్రారంభించారు.

❖ క్రీ.శ.1914లో ఓహియో (అమెరికా) రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్ ప్రాంతంలో ప్రపంచంలోనే తొలిసారి విద్యుత్‌తో పనిచేసే ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేశారు.

**ఆగస్టు 4**

❖ క్రీ.శ. 1906లో జాతీయోద్యమ భావాలను పెంపొందించేందుకు సర్ అరవిందో పశ్చిమబెంగాల్‌లో 'వందేమాతరం' పత్రికను స్థాపించారు.

**ఆగస్టు 5**

❖ క్రీ.శ. 1906లో బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమంలో భాగంగా కలకత్తాలోని పార్సీబగాన్ కూడలిలో భారతదేశపు తొలి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఆ జెండా పై భాగంలో వికసించిన 8 పద్మాలు, మధ్య భాగంలో దేవనాగరి భాషలో రాసిన 'వందేమాతరం' అనే పదాలు, కింది భాగంలో సూర్యచంద్రుల బొమ్మలూ ఉన్నాయి.

**ఆగస్టు 6**

❖ క్రీ.శ. 1173లో ఇటలీలో లీనింగ్ టవర్ ఆఫ్ పీసా నిర్మాణం మొదలైంది. అది పూర్తవడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది.

❖ క్రీ.శ. 1965లో మలేషియా నుంచి విడిపోయిన సింగపూర్ స్వతంత్రదేశంగా అవతరించింది.


**ఆగస్టు 7**

❖ క్రీ.శ. 610లో గాబ్రియేలు ద్వారా మహమ్మద్ ప్రవక్తకు అల్లా ఖురాన్‌ను ప్రసాదించిన రోజుగా భావిస్తారు.

**ఆగస్టు 9**

❖ క్రీ.పూ. 586లో యూదుల మొదటి ఆలయమైన సొల్మన్‌టెంపుల్ (జెరూసలెం)ను బాబిలోనియన్లు కూలగొట్టారు. ఆ తర్వాత క్రీ.పూ. 516లో అదేస్థలంలో నిర్మించిన రెండో ఆలయాన్ని కూడా సరిగ్గా ఇదే రోజున రోమన్ సైన్యం ధ్వంసం చేసింది.

**ఆగస్టు 10**





## ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ నూతన కార్యవర్గము


Pster.Rev.Dr.K.David Victor


Rev.Pster.A.Vijay Varadhi


Rev.D.Prabhudas
President


Rev.M.P.Solomon Raj
Secretary


K.J.Bhujanga Rao
Treasurer


G. Herald William
Vice President


B.W.Simon
Joint Secretary


D.Kiran Kumar
Joint Treasurer


Smt.K.M.Rani Rajasekhar
Women's SUPDT


D.N.A.N.Kumar
Youth SUPDT.


Smt.G.White Rose
S.S.SUPDT


Ch.AnandaRao
Eva-Convenor


Ch.Hizikiya Raju
Auditor


M.N.Rao
Auditor

## లోకోక్తులు :

➤ స్వేచ్ఛను, సమానత్వాన్ని, సహోదరత్వాన్ని ప్రభోదించే మతాన్ని నేను ఇష్టపడతాను.
- **డా.బి.ఆర్.అంబేద్కర్.**

➤ మనస్ఫూర్తిగా పని చేయని వారు జీవితంలో విజయాన్ని సాధించలేరు. - **అబ్దుల్ కలాం.**

➤ బహిరంగంగా కనబడే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంకల వ్యక్తులే జాతికి ఎక్కువ ప్రమాదం. - **సర్వేపల్లి రాధాకృష్ణ.**

➤ పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది. - **బెంజమిన్ డిజ్రాయలి.**

## రెవ.డా.వి.రంగరాజు

హిందూపూర్, అనంతపురం.

# రియల్ ఎస్టేట్ వ్యాపారం?!

రియల్ ఎస్టేట్ వ్యాపారం తరహాలో చర్చి నిర్మాణం పేరుతో రెవ.డా.వి.రంగరాజు విశ్వాసుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారా? ఈ విషయంలో బైబిలు ఏం చెబుతోంది అంటూ ఎందరో అడుగుతున్నారు. అందుకు సంబంధించిన వివరణ 'క్రైస్తవనాడు' తదుపరి పేపర్లలో ఇవ్వనుంది. చదవండి! సత్యాసత్యాలేంటో ఎరగండి!! అనేకులతో పంచుకోండి!!! - **బ్రదర్ వైెయార్**

# క్రైస్తవ ముసుగులో...!

**★ జనముల ఆచారముల నభ్యసింపకుడి... జనముల ఆచారములు వ్యర్థములు**

పై వాక్యం ద్వారా దేవుడెంతో ఖండితంగా చెబుతున్నా క్రైస్తవులమంటూ అనేకులు ఆచార వ్యవహారాల్లోనే కొట్టు మిట్టాడుతున్నారు. బైబిలింత ఖచ్చితంగా చెప్తుంటే దాన్ని తోసిరాజని ఆచారాలను తద్వారా చేయు క్రియలను పాటిస్తున్నవారు క్రైస్తవ ముసుగులోనున్న భ్రష్టులుకారా యని లేఖనాలను గ్రహించి పాటించేవారు ప్రశ్నిస్తున్నారు. లోకాచారాలను అభ్యసించ వద్దని పై వాక్యం ద్వారా చెబుతుంటే తగుదునమ్మా అంటూ వాటినే చేస్తున్న వారెందరో! అందు ఘనులనిపించుకున్నవారూ ఉండుట కడుశోచనీయం. వారు పాటించే ఆచారాలు, సిద్ధాంతాల్లో మచ్చుకు కొన్ని....

● **'రాఖీ' పండుగ నాచరిస్తారు.**

● **'షష్టిపూర్తి'ని ఓ పండుగ లేక ఉత్సవంగా జరుపుకుంటారు.**

● **వాహనాలకు, సెల్‌ఫోన్లకు 9 లేక 7 నెంబర్లు వచ్చేలా చూచుకుంటారు. అందుకెంతైనా 'ఖర్చు' చేస్తారు.**

● **తమ 'కులం' వారినే పెళ్లి చేసుకోవాలంటూ వెదకుతారు.**

● **తమ ఇంట్లో తమకిష్టమైనవారు ఎదురొస్తేనే బయటకెళ్తారు.**

● **'వాస్తు'ను ఆచరిస్తుంటారు. అందుకనుగుణంగానే తామున్న ఇండ్లనైనా, ఆఫీసులనైనా నిర్మిస్తుంటారు.**

● **'నవరత్నాలు' లేక ఇతర 'పొడులు' ఉన్న ఉంగరాల్ని ధరిస్తుంటారు.**

● **ఈశాన్యంలోనే బోర్లు తవ్విస్తుంటారు. అలాగే ఈశాన్యం వైపు ఎక్కువ ఖాళీ స్థలం ఉండేట్లు చూచుకొంటారు. ఇవన్నీ 'వాస్తు'లో బాగాలే!**

● **ఆఫీసుల్లో 'నైరుతి' మూలనే వీరికి గదులేర్పాటు చేసుకుంటారు.**

● **పెళ్లిలో 'మూడుముళ్లు' వేయిస్తూ వాటిని తండ్రి,కుమార, పరిశుద్ధాత్మలకు అంటగడతారు.**

● **మూడు వారాలు, ఏడు వారాలు ప్రార్థనలంటూ విశ్వాసుల కోర్కె తీరేందుకు 'వారాలు' నిర్ణయిస్తుంటారు. అంటే ఓ విశ్వాసి కోర్కె తీరేందుకు 'దేవునికే' వారాల సమయాన్ని ఇచ్చే స్థితికెళ్లిపోతారు. అన్ని వారాల సమయమిస్తే గాని దేవుడు ఆ విశ్వాసి కోర్కె తీర్చలేని వానిగా దేవుని జమకట్టేస్తున్నామన్న కనీసం ఇంగితం కూడా ఉండదు.**

● **ప్రయాణాలకు మంచిరోజులు 'ముహూర్తాలు' చూస్తుంటారు.**

● **కూటములు, సభలను కూడా వారింట్లో ఎవరో ఒకరి పుట్టిన లేక మరణించిన రోజుల్లోనే జరుపుతుంటారు. ఇలా ఇంకెన్నో భ్రష్టాచార అనుకరణల్లోనే మ్రగ్గిపోతూ తామూ క్రైస్తవులమే అని నిస్సంకోచంగా వారు చెప్పుకొనుట చూస్తుంటే జుగుప్స కలుగు తుందంటున్నారు బైబిల్లో పట్టున్నవారు.**

## తమదంటూ సొంత సంపాదన లేకుండా కేవలం ఇతరుల సొమ్ముల పైనే ఆధారపడి...

# అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి అడుక్కొనేవారు 'వీరముష్టోళ్లు'!

■ **అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి విదేశీ, స్వదేశీ దాతల్ని అడుక్కొనేవారు, అలా అడుక్కుని ఆ సొమ్ములతో పబ్బం గడుపుకునేవారు క్రైస్తవులు కారు.. కాలేరు.**

సొంతంగా ఆదాయం లేనోళ్లు 'అనాధ ఆశ్రమాలను' నడుపుట ఎందుకు? కేవలం వారు బ్రతికేందుకేనా?!

ఎల్లవేళలా ఇతరుల్ని 'అడుక్కొని' అనాథలంటూ పిల్లల్ని చేరదీసి పెంచమని బైబిల్లో దేవుడు వ్రాయించారా? దేవుడు అలా చెప్పలేదు. అలా చేసేవారు బైబిల్లోగల దేవుని ఉద్ధేశం అర్థంగాని వారే. ఆశ్రమాల పేరట మోసాలు చేస్తూ.. వారు, వారి కుటుంబీకులు విలాసంగా బ్రతికేస్తుంటారు.

అనాథలంటూ చూపించే పిల్లల ఫోటోల్లో వారి పిల్లల ఫోటోలు ఉండవేం? వారికెట్టి ఆదాయం లేనప్పుడు.. పిల్లల పేరట దండుకొనే సొమ్ములు తింటున్నప్పుడు వారి ఫోటోలు, వారి పిల్లల ఫోటోలు వేసుకోవాలా వద్దా?! ఆలోచించాలి! అనాథలంటూ చిన్నపిలల్ల ఫోటోలు చూపి దండుకుంటూ తాము బ్రదుకుట ధౌర్భాగ్యంగాదా?! అలా బ్రతుకుటను బైబిలు ఒప్పదు. అటువంటి వారి విషయంలో జరజాగ్రత్త సుమా! అటువంటి వారిని, వారి క్రియల్ని చూచి అసహ్యించుకుంటూ వారిని చట్టానికి పట్టి అప్పగించండంటున్నారు వాక్యంలో పట్టున్నవారు. బైబిలును బట్టి మరింత వివరణ రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో తప్పక చదవండి. అనేకులతో పంచుకోండి.

## దుర్బోధకులెవరు?!

# 'మెల్కీసెదెకు'

**మెల్కీసెదెకు యేసుక్రీస్తు అని పి.డి. సుందర్రావంటే దేవుని దూతని బొంకూరి అంటున్నారు?!**


**పి.డి. సుందర్రావు**


**బొంకూరి జాన్**

ఒకరు జయశాలినని చెప్పుకునే పి.డి. సుందర్రావు (విశాఖ).
మరొకరు ఆయన దగ్గర డాక్టరేటు తీసుకున్న డా. బొంకూరి జాన్ (హైద్రాబాద్).

## ఇంతకూ ఇద్దర్లో ఎవరిది బొంకు?! మరెవరిది నిజం?! లేక రెండూ బొంకులేనా?!

*పాఠకుల స్పందన బట్టి మిగతా వివరణ వ్రాయగలం.*

### అనేకుల స్పందన.. దానిపై 'క్రైస్తవనాడు' ప్రతి స్పందన!

'క్రైస్తవనాడు'ల్లో ఇవ్వబడిన పై ప్రకటనపై అనేకులు అనేక రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు అందుకు సంబంధించిన వివరణ ఫోన్లలో చెపుతామంటున్నారు. వారందరికీ మా విన్నపమొకటే! మీ వివరణలు లేఖనాలను ఉటంకిస్తూ వ్రాసి **'క్రైస్తవనాడు' బాక్సు నెం. 2 , ఆదర్శనగర్, విశాఖపట్నం -40** కు పంపమని కోరుతున్నాం.



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20*